జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల | పెద్దపల్లి | రాజన్న సిరిసిల్ల
మంగళ వారం 07 ఏప్రిల్ 2026 10 పేజీలు

## సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే సర్కార్ లక్ష్యం

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**తిమ్మాపూర్ ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి)**

సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మానకొండూకర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొందూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ఆయన 181 మందికి సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 2

## కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**గొల్లపెల్లి ఏప్రిల్ 06 ప్రజా-జ్యోతి :**గొల్లపల్లి మండలం కేంద్రం లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటన అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించడమే తమ లక్ష్యమని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. 2

## కాంగ్రెస్‌తోనే పల్లెల అభివృద్ధి

### రూ.1.10 కోట్లతో భవనాల ప్రారంభం – పలు గ్రామాల్లో భూమి పూజలు

కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కొడిమ్యాల, ఏప్రిల్ 06,(ప్రజాజ్యోతి):గ్రామాల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. సోమవారం మండలంలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. 2



## యువత సరైన దిశలో నడిచేందుకు క్రీడలు దోహదపడతాయి



**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**రాయికల్, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)**

భవిష్యత్తు యువత చేతుల్లోనే దాగి ఉందని ఆ యువత సరైన దిశలో నడిపించాలంటే క్రీడలు అత్యంత అవసరమని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.సోమవారం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన ధ్రువ బాక్స్ క్రికెట్,ఇండోర్ షటిల్ కోర్టును ప్రారంభించి క్రీడా పోటీలో పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సహకారం

### ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**మల్యాల,ఏప్రిల్ 6,ప్రజా జ్యోతి:**

పేదల సొంతింటి కల సాకారం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. రాజారాం గ్రామంలో ప్రజపాలన లో భాగంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం 2



ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం,

### సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

**ఎండపల్లి, ఏప్రిల్ 07, ప్రజా జ్యోతి**

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, పనిచేస్తున్నామని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ,ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎండపల్లి, వెల్గటూర్ మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు ముఖ్యమంత్రి 2



## సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే

# సర్కార్ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పేదలను అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, ఆ పథకాల ఫలాలు ప్రజలకు అందినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో బిల్లులు చెల్లించి వైద్యం పొందిన వారికి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ కింద అందించే సాయం వారికి ఆసరాగా నిలుస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మానకొండూర్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 24 విడుతల్లో సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయాలు అందించిదని, 24వ విడుతలో మానకొండూర్ మండలంలో 181 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద 46,76,500 రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో అందిస్తున్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, మడుపు ప్రేమ్ కుమార్,తాళ్లపల్లి నరేష్, కొండ్ర సురేష్, ఇర్ఫాన్, సత్తిరెడ్డి, తిరుమల్ రెడ్డి, సాయిరి దేవయ్య, ఆర్ తిరుపతి, బోళ్ల మురళీ, మాడ తిరుపతిరెడ్డి, గొల్లెన కొమురయ్య, కనకం కుమార్, బాకారపు రమేశ్, దూలం దేవేంద్ర, వాల సుజిత్ రావు, ముక్కెర సతీష్ రావు, రామకృష్ణ, నాగిశెట్టి రాజయ్య, రాములు, బుర్ర శ్రీధర్ గౌడ్, కిషన్, ఎద్ల శ్రీధర్, ఎన్.బాపురావు, గుజ్జ ప్రభాకర్, వేగోళపు శ్రీనివాస్ గౌడ్, కొమురయ్య, టేకు మల్ల అంజయ్య, మాతంగి సహదేవ్, కనవేణి శ్రీనివాస్, రేండ్ల రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

( మొదటి పేజీ తరువాయి) గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం కల్యాణ లక్ష్మి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ మంత్రి పంపిణీ చేశారుఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు గొల్లపల్లి మండలానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి పథకం చెక్కులను అందజేశారు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 107 మందికి లబ్ధిదారులకు రూ.28 లక్షల 6వేల విలువైన చెక్కులను మంత్రి అందజేశారు చిల్వకోడూరు గ్రామానికి చెందిన కాసా లక్ష్మీరాజం కు రూ.3 లక్షల ఎల్ఓసి ని మంత్రి అందించారు అనంతరం చిల్వకోడూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ బీమా సంతోష్ వైస్ చైర్మెన్ పురుపాటి రాజిరెడ్డి ముస్కు నిశాంత్ రెడ్డి వెంగాళాపూర్ సర్పంచ్ మేడిపెల్లి రాంరెడ్డి శనిగరం మల్లేశం బుర్ర బుమన్న గౌడ్ సుమన్ గౌడ్ స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు





# కాంగ్రెస్‌తోనే పల్లెల అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో రూ.1 కోటి 10 లక్షల వ్యయంతో నిర్మించిన మూడు గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించారు. అలాగే ఐదు గ్రామాల్లో గ్రామ సమైక్య భవనాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో 35 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి పథకం చెక్కులు, 91 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అదే విధంగా రైతు బీమా ప్రొసీడింగ్స్,రైతులకు సబ్సిడీ పనిముట్లను కూడా అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, మండల అధ్యక్షుడు కదారి మల్లేశం, ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య, వివిధ శాఖల అధికారులు, గ్రామాల సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత సరైన దిశలో నడిచేందుకు

# క్రీడలు దోహదపడతాయి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు వెళ్లకుండా,విద్యార్థులు మొబైల్ ఫోన్లకు కు అలవాటు కాకుండా నిర్వాహకులు జీవన్ ఏర్పాటుచేసిన బాక్స్ క్రికెట్,షటిల్ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాదు, మానసిక ధైర్యం,క్రమశిక్షణ,జట్టు భావన,నాయకత్వ నైపుణ్యాలకు పునాది వేస్తాయి" అని పేర్కొన్నారు.మైదానంలో చెమటోడ్చే యువతే జీవితంలో విజయం సాధిస్తారని క్రీడల వైపు మళ్లిన యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండటమే కాదు, సమాజానికి ఆదర్శంగా నిలుస్తారన్నారు.క్రీడల్లో గెలుపుఓటములు సహజమని, కానీ క్రీడాస్ఫూర్తితో పోటీ పడటమే అసలైన విజయం అని యువతకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం



రవీందర్,మాజీ జెడ్పీ చైర్మన్ దావ వసంత, యాజమాన్యం అనుమండ్ల జీవన్,మున్సిపల్ వైస్ చైర్మన్ తురగ సౌజన్య,కౌన్సిలర్లు రాకేష్, ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు గోపి రాజారెడ్డి,మ్యాకల రమేష్,తురగ శ్రీధర్, మచ్చ శేఖర్,ఎలిగేటి అనిల్,బాపురపు నరసయ్య,బత్తిని భూమయ్య,కట్కం కళ్యాణ్,మున్నూ ,భూమేష్,కడకుంట్ల నరేష్,నాగరాజు,నవీన్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం,

(మొదటి పేజీ తరువాయి)

సహాయనిధి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో నాలుగు గ్యారంటీలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు చేయాలని ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన తర్వాత పార్టీలకు తీతంగా ప్రజల సమస్యలు పరిష్కరించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.



అనంతరం.ఎండపల్లి,వెల్గటూర్ మండలాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి అందజేశారు.వివిధ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకున్న 78 మంది లబ్ధిదారులకు రూ. 25.40 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి ఈ సందర్భంగా అందజేశారు.ముగ్గురు దివ్యాంగులకు మంత్రి స్కూటీ ద్వి చక్ర వాహనాలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, రెండు మండలాల ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు,

# పేదల సొంతింటి కల సహకారం

(మొదటి పేజీ తరువాయి)

పోచంపెల్లి కవిత బాలరాజు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి అభినందనలు తెలియజేస్తూ వారికి సారె అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా గ్రామాలలో సభలు ఏర్పాటు చేసి లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, ఎంపిఓ ఆమని, ఆర్ఐ తిరుపతి,మండల పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి రాజారాం సర్పంచ్ గుర్రం విజయ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, ఏడిపల్లి రాజు రెడ్డి, సర్పంచులు మిలిటరీ శ్రీనివాస్, దారం ఆదిరెడ్డి, జిల్లా యువజన పార్టీ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, నేరెళ్ల సతీష్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం సందర్భంగా పోచంపల్లి కవితా బాలరాజుకు సారె అందజేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.

# ఇందిరమ్మ గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

**తిమ్మాపూర్ ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం లలితాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమాలకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. గ్రామానికి చెందిన దాడి మమతలక్ష్మణ్, వేల్పుల అయిలమ్మ, కాల్వ రమ్యసతీష్‌లకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, వారు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకొని సోమవారం గృహప్రవేశాలు జరు



పుకోగా, ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎంపీడీవో వీవీ వరలక్ష్మి, తహశీల్దార్ విజయ్ కుమార్, మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, సర్పంచ్ పి.శారద,ఉప సర్పంచ్ మర్రి కుమారస్వామి, కేడీసీసీ డైరెక్టర్ మర్రి కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వీ.సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు బంజేరుపల్లిలోగ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులకు భూమి పూజ,వన్నారంలో వీవో భవన నిర్మాణ పనులకు శిలాఫలకం వేశారు.



## కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ వేడుకలు.

- **బిజెపి మండల అధ్యక్షుడు. చిలువేరు సంపత్ కుమార్.**

**కాల్వ శ్రీరాంపూర్ మండలం ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):**కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో. బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు. చిలువేరు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో. బిజెపి పార్టీ ఆవిర్భావ వేడుకలను సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. బిజెపి పార్టీ జెండాను ఎగరవేశారు .ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షుడు పిల్లల మర్రి రాములు .ప్రధాన కార్యదర్శి గరిడే కిషన్ .బిజెపి పార్టీ నాయకులు. పూరీల దిలీప్ .సముద్రాల శ్రీనివాస్. ఓర్సుల శ్రీనివాస్ .చొప్పరి సదానందం .దుస్స సాయి. తిప్పని నరేష్. కుమార్. బిజెపి నాయకులు. కార్యకర్తలు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ

# ఆవిర్భావ దినోత్సవం



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 6( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ లో భారతీయ జనతా పార్టీ జెండా పండుగ జరిగింది సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకుడు పట్టు రాజేష్ గుప్తా నాయకుడు పార్టీ జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అరిగెల సత్తయ్య ,డాక్టర్ సతీష్,కన్నబోయిన ప్రకాష్,బూతు లెవల్ అధ్యక్షుడు దన్ను నవీన్, బుర్ర ధీరజ్ గౌడ్ , కార్యకర్తలు పల్లె సాయి శివగౌడ్ ,అక్కాపూర్ అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం అంచనా వేసి..

# నష్ట పరిహారం చెల్లించండి

**-కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్**

**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 6 ప్రజా జ్యోతి;** ఇటీవల కురిసిన అకాల వర్షం, ఈదురుగాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జాతీయ బిసి సంఘం నేషనల్ కోఆర్డినేటర్ స్వామి డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కోయ శ్రీహర్షకి రైతులను ఆదుకోవాలని వినతిపత్రం అందించారు. వ్యవసాయ అధికారులతో వెంటనే మండలాల్లో పంట నష్టాన్ని అంచనా వేసి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించి, రైతులకు నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. చేతికొచ్చిన పంట కళ్ళముందే రాలిపోతుంటే ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతన్నలు కన్నీరు మున్నీరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి, మక్కజొన్న, పప్పుధాన్యాలు నేలకూలిపోవడం, తడిసిపోవడం, మామిడి రాలిపోవడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక నష్టపోయారని, ముఖ్యంగా మిర్చి, పత్తి వంటి వాణిజ్య పంటలు నాణ్యత కోల్పోయి రైతులు నష్టపోయారని కలెక్టర్ కి వివరించారు. ప్రధానంగా కాల్వ శ్రీరాంపూర్ మండలంలో దాదాపుగా 1000 ఎకరాలకు మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లిందని, నష్టపరిహారం క్రింద రూ.40 వేల రూపాయలు ప్రభుత్వం తరఫున అందజేయాలన్నారు.

# ఉపాధి హామీ కూలీ మహిళా మృతి.



**కొనరావుపేట, ఏప్రిల్.06(-ప్రజాజ్యోతి):** కొనరావుపేట మండలం మర్ధనపేట గ్రామంలో కొత్తకొండ దేవవ్వ,(53)ఒంటరి మహిళా ఉపాధి హామీ పనులకు వెళ్లి పని చేస్తుండగా అకస్మాత్తుగా స్పృహ తప్పి కుప్పకూలింది తోటి కూలీలు గమనించి వెంటనే ఆమెను చికిత్స కోసం తరలించే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే ఆమె మృతి చెందినట్లు సమాచారం ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుమకున్నాయి. దేవవ్వ,ఒంటరిగా జీవనం సాగిస్తూ ఉపాధి హామీ పనుల ద్వారా జీవనోపాధి పొందుతూ ఉండేది ఆమె అకస్మిక మృతితో గ్రామస్తులు తీవ్ర దిగ్బందీ కి గురయ్యారు ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది.

# బీజేపీ జెండా కార్యక్రమంకు వెళ్లిన నాయకులు

**వేములవాడ,ఏప్రిల్,6:ప్రజాజ్యోతి :** వేములవాడ నుండి బీజేపీ జెం డా కార్యక్రమం కు తరలి వెళ్లిన నాయకులు కౌన్సిలర్ లు భారతీయ జనతా పార్టీ 47వ స్థాపన దివస్ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయం పైన ఘనంగా పార్టీ జెండాను ఎగురవేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఈ సందర్భంగా ఆయన పార్టీ స్థాపకులకు, మహా నేతలకు ఘన నివాళులు అర్పిస్తూ, పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీజేపీ మరింత బలప డాలని ఆకాంక్షించారు.భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6న స్థాపించబడినప్పటి నుండి సాధారణ కార్యకర్తల శక్తితో ఎదుగుతూ, దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించింది. ప్రారంభ దశలో కేవలం 2 ఎంపీ ఈఈఈ“సబ్కా సాథ్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్” అనే సిద్ధాంతం తో అన్ని వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని బీజేపీ ముందుకు సాగుతోంది. చిన్న స్థాయి నుండి ప్రారంభమై ప్రపం చంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ గా ఎదిగిన బీజేపీ ప్రయాణం ప్రతి కార్యకర్తకు ప్రేరణగా నిలుస్తోంది.ఈ కార్యక్రమంలో జిల్లా మరియు రాష్ట్ర పదాధికారులు వివిధ మం డలాల అధ్యక్షులు మరియు నూ తనంగా ఎన్నికైన ప్రజాప్రతి నిధు లు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని, ఉత్సాహభ రితంగా స్థాపన దివస్ వేడుకల ను నిర్వహించారు. భవిష్యత్తు లో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల సేవలో ముందుండా లని సంకల్పం వ్యక్తం చేశారు.



## బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడిగా

# గడ్డం మల్లారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



**రాయికల్, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి):**రాయికల్ మండలంలోని రాజీపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ ( బిజెపి) గ్రామ శాఖ అధ్యక్షుడిగా గడ్డం మల్లారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని పార్టీ కార్యకర్తలు, నాయకుల సమక్షంలో జరిగిన సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా పలువురు పార్టీ నేతలు మాట్లాడుతూ, గడ్డం మల్లారెడ్డి నాయకత్వంలో గ్రామంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలకు సేవ చేయడం, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం తన లక్ష్యమని మల్లారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్మనీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఓడేట్టే మేజమే కల్డవల్ సందర్శన

# నా వంతు సహాయ సహకారాలు అందిస్తా



**ధర్మారం,ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి న్యూస్):**పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాలను సోమవారం రోజున జర్మని దేశానికి చెందిన మై వాయిస్ ఫర్ పూర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఓడేట్టే మేజమే కల్డవెల్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు,బోధనా విధానాలు,పాఠశాల మౌళిక వసతులు,ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సదుపాయాలు పరిశీలించారు. విద్యార్థులతో పాఠశాలలో బోధన విధానం, ఫలితాల సాధన, కావాల్సిన వసతుల వంటి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న పాఠశాల గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరిస్తూ గత డెబ్బై ఏళ్ల క్రితం ప్రారంభించిన ఈ పాఠశాలకు పత్తిపాక గ్రామంతో పాటు చుట్టుపక్కల పది గ్రామాల నుండి విద్యార్థులు కాలినడకన వచ్చి ఈ పాఠశాలలో విద్యనభ్యసించేవారని వేలాదిమంది విద్యార్థులకు అక్షర జ్ఞానం అందించిన గొప్ప వారసత్వ సంపద ఈ పాఠశాల స్వంతం అనీ, ఇది ఒక పాఠశాలనే కాకుండా పేద విద్యార్థులకు ఒక అక్షర దేవాలయం అనీ అన్నారు.ఈ పాఠశాల 1989లో బైఫర్ కేట్ అయ్యి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలుగా ఏర్పడ్డాయన్నారు. ఇలాంటి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గత విద్యాసంవత్సరం వరకు నలభై రెండుగా ఉండగా ఉపాధ్యాయ బృందం, యువత, గ్రామ ప్రముఖుల సహకారంతో గత సంవత్సరం బడి బాటలో తల్లిదండ్రులకు నమ్మకం కలిగించి ఒక ఆటో ఏర్పాటు చేసుకొని యాభై నాలుగు మంది వివిధ ప్రవేటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను చేర్చుకొని ప్రస్తుతం తొంబై ఆరుకు చేరుకున్నామన్నారు. ప్రస్తుతం పాఠశాలకు వాటర్ ప్లాంట్, ప్లే జోన్, టీచింగ్ ఆర్థికల్స్ తో పెయింటింగ్, విద్యార్థుల రవాణా సౌకర్యానికి చేయూత కావాల్సిందిగా ఓడేట్టే మేజమే కల్డవల్ ను కోరగా వారు తప్పకుండా తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా వసతుల కల్పనకు సహకారం అందిస్తామని తెలిపారు.రీడింగ్ ఛాంపియన్ గా జిల్లా స్థాయిలో విజేతగా నిలిచిన ఆధ్యంత్ ను, స్పోర్ట్స్ పోటీలో రాష్ట్ర స్థాయికి వెళ్లిన ప్రజ్వల్ ను, గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన హనీస్ సుల్తానా, అక్షద లను అభినందించారు.అలాగే ఓడేట్టే ను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువా, మెమోంటోలతో సన్మానించారు.ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, ఉమెన్ డెవలప్ మెంట్ వెల్ఫేర్ రాష్ట్ర కార్యదర్శి జమున రాణి ,ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు విఠల్,ఉపాధ్యాయులు గండ్రాతి శ్రీలత,అనుమల్ల శారద,సిరిపురం సునీల్, ఇంగ్లీష్ రిసోర్స్ పర్సన్ ద్విటి హైమావతి, అరుణశ్రీ,చొప్పదండి బాయ్స్ హైస్కూల్ పిజికల్ డైరెక్టర్ కృష్ణ,నర్సింగాపూర్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి,కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల ప్రేమ్ సాగర్,అంగన్వాడీ టీచర్ వినోద, విద్యార్థుల తల్లిదండ్రులు,అనిల్, లచ్చిరెడ్డి, కవిత, చంద్రకళ, అంజలి, నర్సవ్వ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- **ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామంలో ఉత్సాహభరితంగా నిర్వహణ**

**ఇల్లందకుంట, ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ 48వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని కనగర్తి గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా గ్రామ బూత్ అధ్యక్షుల చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ స్థాపకుల సేవలను స్మరించుకున్నారు.నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో ప్రముఖ రాజకీయ శక్తిగా ఎదిగి, దేశ అభివృద్ధి, జాతీయ సమగ్రత, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. “సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్” నినాదంతో సమాన అభివృద్ధి లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందన్నారు.పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. దేశ భద్రత, ఆర్థికాభివృద్ధి, డిజిటల్ ఇండియా, స్వచ్ఛ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాల ద్వారా దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తోందన్నారు.గ్రామ స్థాయిలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మట్ట పవన్ రెడ్డి, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, బండి సాంబరాజు, వట్టపెల్లి శరత్ చంద్ర, మట్ట బాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, దురిశెట్టి ఓంకార్, కలకోట సమ్మయ్య, దేవునూరి కిరణ్, బుర్ర మల్లయ్య, వంగ లింగారెడ్డి, ఉయ్యాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు




## మహిళా రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

**ఇల్లందకుంట ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):**శ్రీరాములపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ మహిళా రైతులకు భూమి సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని డెమో ఫార్మర్ ఇంగ్లీ పద్మ నాగయ్య వ్యవసాయక్షేత్రంలో బీఆర్సీ ఇంచార్జ్ మురళీధర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేల సారాన్ని కాపాడుకోవడం ప్రతి రైతు బాధ్యత అని తెలిపారు. భూమిలో జీవవైవిధ్యం పెంపొందించేందుకు నవధాన్యాలు చల్లుకోవాలని సూచించారు. అలాగే ఘన జీవామృతం, ద్రవ జీవామృతం వినియోగం ద్వారా నేల సుపోషణ మెరుగవుతుందని వివరించారు. పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్ల నేల నాణ్యత దెబ్బతింటుందని హెచ్చరిస్తూ, ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని కాల్చవద్దని మహిళా రైతులకు స్పష్టంగా సూచించారు.ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది మహిళా రైతులు పాల్గొన్నారు. ఫీల్డ్ ఫెసిలిటేటర్స్ మమత, కుమార్ తదితరులు హాజరయ్యారు

## శిక్షణా వేదికపై వివాదం

# కలెక్టర్ ఆదేశాలు, ఎంపీడీవో వివరణ



**బుగ్గారం / జగిత్యాల జిల్లా:**బుగ్గారం మండలంలో వార్డు సభ్యుల శిక్షణా తరగతుల నిర్వహణపై వివాదం చోటుచేసుకుంది. మండల కేంద్రంలోనే శిక్షణా తరగతులు నిర్వహించాలని కోరుతూ బుగ్గారం గ్రామ 11వ వార్డు సభ్యురాలు చుక్క లతశ్రీ సోమవారం జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.జిల్లా ఉన్నతాధికారుల షెడ్యూల్‌ను విస్మరిస్తూ, బుగ్గారం మండల కేంద్రం నుండి శిక్షణా తరగతులను శేఖల్ల రైతు వేదికకు మార్చడం వల్ల వార్డు సభ్యులు, గ్రామ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆమె పేర్కొన్నారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు బుగ్గారం మండల కేంద్రంలోనే శిక్షణ నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ ఫిర్యాదుపై స్పందించిన జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్ వెంటనే జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్‌ను పిలిచి, బుగ్గారం మండల కేంద్రంలోనే శిక్షణా తరగతులు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం డిపివో, బుగ్గారం ఎంపీడీవో వాసవికి ఫోన్ ద్వారా సూచనలు జారీ చేశారు. ఇదిలా ఉండగా, ఈ అంశంపై ఇంచార్జ్ ఎంపీడీవో వాసవి వివరణ ఇచ్చారు. మొదటగా బుగ్గారం గ్రామంలోని జడ్‌పీహెచ్ఎస్ (ZPHS) లో శిక్షణా తరగతులు నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ, ప్రస్తుతం 10వ తరగతి పరీక్షలు కొనసాగుతున్నందున ఆ ప్రాంగణం అందుబాటులో లేకపోయిందని తెలిపారు. అలాగే, బుగ్గారం రైతు వేదికలో టాయిలెట్, ఫ్యాన్, స్క్రీన్ వంటి కనీస సౌకర్యాలు లేవని, ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో హాఫ్‌డే తరగతులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఈ పరిస్థితుల్లో శిక్షణ నిర్వహణకు అనుకూల వేదికగా శేఖల్ల గ్రామ రైతు వేదికను ఎంపిక చేసినట్లు వివరించారు. మండలంలోని 95 మంది వార్డు సభ్యులు ఈ నిర్ణయానికి అభ్యంతరం వ్యక్తం చేయలేదని, వారిలో ఎక్కువ శాతం మహిళలు ఉన్నందున కనీస సౌకర్యాలు ఉన్న ప్రదేశాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు.ఇదే సమయంలో బుగ్గారం మండలానికి చెందిన గౌరవ వార్డు సభ్యులు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 పై నిర్వహించిన ఓరియెంటేషన్ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, టీఓటీలు (TOTs), పంచాయతీ కార్యదర్శులు పాల్గొని వార్డు సభ్యులకు చట్టంలోని విధులు, బాధ్యతలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. మొత్తానికి, శిక్షణా వేదికపై వివాదం ఒకవైపు కొనసాగుతుండగా, మరోవైపు శిక్షణ కార్యక్రమం నిర్వహణ ద్వారా వార్డు సభ్యులకు అవసరమైన మార్గదర్శనం అందించడం ప్రాధాన్యత సంతరించుకుంది






## పాఠశాల భవనం మంజూరు చేయాలని వినతి

**కథలాపూర్, ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):** తాండ్రియాల ప్రభుత్వ పాఠశాలలో నూతన భవనం మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ జంగ శివాని రంజిత్ సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రాజారెడ్డికి వినతి పత్రం అందజేశారు. పాఠశాల భవనం ప్రమాదకరంగా మారిందని, విద్యార్థుల భద్రత దృష్ట్యా నూతన భవనం మంజూరు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ విషయంపై అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి పాఠశాలకు కొత్త భవనం మంజూరు అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు.

# అసౌకర్యాల కూపంలో ఇల్లందకుంట ఆలయం

- భక్తుల ప్రాణాలతో ఆటలు.. నిర్లక్ష్యంపై ఆగ్రహ జ్వాలలు
- సౌకర్యాల లేమి తీవ్రం.. వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరిక





**ఇల్లందకుంట, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి):** అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో భక్తులకు కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. దూర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో వచ్చే భక్తులు ఆలయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళ విశ్రాంతి కోసం ఏర్పాటు చేసిన రేకుల షెడ్లలో ఫ్యాన్లు పని చేయకపోవడంతో వేడి తీవ్రత తట్టుకోలేక భక్తులు నరకయాతన అనుభవిస్తున్నారు. దోమల బెడదతో చిన్నపిల్లలు, వృద్ధులు నిద్ర లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇది ఆరోగ్యానికి ముప్పుగా మారే ప్రమాదం ఉందని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంచినీటి విషయంలోనూ పరిస్థితి దారుణంగా ఉందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మినరల్ వాటర్ ప్లాంట్ ఉన్నప్పటికీ, బావి నీటినే సరఫరా చేయడం ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఇది కొనసాగితే వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.కోనేరు వద్ద స్నానానికి తగిన సౌకర్యాలు లేకపోవడం భక్తులను మరింత ఇబ్బందులకు గురిచేస్తోంది. నీటి ట్యాంకులు, నల్లాలు లేకపోవడంతో భక్తులు తీవ్ర అసౌకర్యం అనుభవిస్తున్నారు. మొక్కులు చెల్లించేందుకు వచ్చే భక్తులకు వంట చేసుకునే, పాత్రలు కడుక్కునే నీటి సదుపాయం కూడా లేకపోవడం నిర్వాహకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది.ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రత పూర్తిగా దెబ్బతిన్నదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెత్తను రోజూ తొలగించకపోవడంతో దుర్వాసన వ్యాపిస్తూ వ్యాధులకు దారితీసే పరిస్థితి నెలకొంది.ఇక ఉత్సవాల సమయంలో అధికారులు, పాలక మండలి భక్తుల సమస్యలను పక్కనబెట్టి ఫోటోలకు ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. భక్తుల సేవే ప్రధాన ధ్యేయంగా ఉండాల్సిన చోట ప్రచారపరమైన కార్యక్రమాలపై దృష్టి పెట్టడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే పరిస్థితి మరింత ఉద్రిక్తమయ్యే అవకాశం ఉందని భక్తులు హెచ్చరిస్తున్నారు. తక్షణమే ఫ్యాన్లు మరమ్మతులు చేయడం, శుద్ధమైన మంచినీటి సరఫరా, కోనేరు వద్ద సౌకర్యాల కల్పన, పరిశుభ్రత నిర్వహణపై చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపడతామని స్పష్టం చేస్తున్నారు. భక్తుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితులు తలెత్తకముందే ఆలయ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు



బుగ్గారం మండలంలో కాంగ్రెస్ నాయకులు

## ఆర్థిక సహాయం

**బుగ్గారం ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి ):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని యశ్వంతరావుపేట్ గ్రామంలో ఇటీవల కుక్క కాటుకు గురైన గ్రామ పంచాయితీ సఫాయి కార్మికురాలు దూడ లచ్చవ్వను కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేముల సుభాష్ పరామర్శించారు.లచ్చవ్వ కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉండటాన్ని గుర్తించిన ఆయన, తక్షణ అవసరాల కోసం రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా, ఆమె పరిస్థితిని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి 'ఇందిరమ్మ ఇల్లు' మంజూరు చేయించేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు.అలాగే గోపులాపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన వడ్డేపల్లి రవీందర్, న్యతరి లింగన్న కుటుంబాలను కలిసి వేముల సుభాష్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీర్పూరి తిరుపతి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మరిపెల్లి రవీందర్ రెడ్డి, గైని శ్రీను, రెంటం శ్రీధర్, బండారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలుకు స్థలాన్ని కేటాయించండి

**కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన మై విలేజ్ షో గంగవ్వ**

**మల్యాల,ఏప్రిల్ 6,ప్రజా జ్యోతి:** తమ గ్రామం లంబడిపల్లి లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి వరి ధాన్యం పోయడానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని మై విలేజ్ షో ఫేమ్ గంగవ్వ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంగవ్వ మాట్లాడుతూ పండించిన వరి ధాన్యాన్ని అమ్మడానికి తమ గ్రామం నుండి వేరొక గ్రామానికి రైతులు తరలించడంతో వారిపై అదనపు ఆర్థిక భారం పడుతుందని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటుగా వరి ధాన్యం పోయడానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని ఆమె కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలాన్ని కేటాయిస్తే రైతులందరూ కలిసి చదును చేయడానికి నిధులను సమకూర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. స్థలం ఉంటే మహిళ సంఘాలు ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని తద్వారా మహిళాలకు ఆర్థిక అవలంబన కల్పించిన వారమైతామని ఆ వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో లంబడి పల్లి సర్పంచ్ మరాఠీ సంధ్యారాణి సత్తయ్య, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేసి, స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్ కు వినతి పత్రం సమర్పిస్తున్న మై విలేజ్ షో ఫేమ్ గంగవ్వ



## చర్లపల్లి లో రసవత్తరంగా ఎడ్ల పండ్ల పోటీలు



**ఎండపల్లి, ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి :** ఎండపల్లి మండలంలోని చర్లపల్లి లో భక్తాంజనేయ ఆలయం వద్ద గ్రామంలోని యూత్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఎడ్ల బండ్ల పరుగు పోటీలు రసవత్తరంగా జరిగాయి. ఎడ్లబండ్ల పోటీలను గ్రామ సర్పంచ్ పడిదం లావణ్య మొగిలి ,స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి టెంకాయ కొట్టి ప్రారంభించారు, వివిధ ప్రాంతాల నుంచి ఎద్దులను పోటీకి ఆసక్తి కనబరిచారు ,నిర్ణయించిన దూరాన్ని తక్కువ సమయంలో చేరుకున్న ఎద్దులను విజేతగా ప్రకటించారు. ఈ క్రమంలో కర్ణమామిడి గ్రామానికి చెందిన మిథాన్స్ గౌడ్ ఎద్దులు మొదటి స్థానం, బుగ్గారం మండలం శకల గ్రామానికి చెందిన గుండు మల్లన్న ఎద్దులు ,అలాగే స్థానిక చర్లపల్లికి చెందిన మాదాసు గంగయ్య ఎద్దులు సమాన సమయంలో వరుస స్థానంలో నిలిచాయి. కాగా విజేత ఎద్దుల యజమానులను అభినందిస్తూ నగదు పురస్కారాలతో గ్రామ పెద్దలు సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అలుగం తిరుపతి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు యువత పాల్గొన్నారు



నిరుపేద యువతి వివాహానికి చేయుతనదించిన

## రామాజీపేట గ్రామ ప్రజలు

**రాయికల్, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పల్లికొండ లత నరేందర్ ల కూతురు వైశాలి యువతి వివాహానికి చేయుతగా ఆర్థిక సహాయం చేయాలనే ఉద్దేశంతో సోమవారం వివాహ సమయానికి గ్రామంలోని సేవా భావం ఉన్న ప్రజలు గ్రామ వాట్సఅప్ గ్రూప్ లో తెలుపగా నేతమవంతుగా వారికి తోచినంత ఆర్థిక సాయం చేయగా మొత్తం 18516 రూపాయలు జమ చేసిన రూపాయలు సోమవారం రోజు వివాహ సమయానికి వారి కుటుంబ సమక్షంలో యువతికి అందించడం జరిగింది. 2005 06 టెన్త్ బ్యాచ్ 5000 రూపాయలు సహాయం చేయడం జరిగింది. యువతి వైశాలి, తల్లిదండ్రులు మాట్లాడుతూ నా కుటుంబ పరిస్థితులను చూసి నాకు సహాయం చేయాలని గొప్ప మనసుతో సహాయం చేసినటువంటి నా గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సుధీర్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ హరీష్ రావు వార్డు నెంబర్ భరత్ రెడ్డి మోహన్ రెడ్డి రాములు లక్ష్మీపతి రావు రాజు సత్యం వినోద్ రెడ్డి గౌతమ్ రెడ్డి జీవన్ రెడ్డి రాజేష్ రాము నరేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రాయికల్, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)** భారతీయ జనతా పార్టీ (భాజపా) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాయికల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శివాజీ చౌక్‌లో భాజపా జెండాను పట్టణ అధ్యక్షుడు కుర్మ మల్లారెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భాజపా ఆవిర్భవించి 45 సంవత్సరాలుగా ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన రాజకీయ పార్టీగా ఎదిగిందన్నారు. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ సిద్ధాంతాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక పార్టీ భాజపానేనని తెలిపారు. భారత్ ప్రపంచంలో అగ్రస్థానంలో నిలవాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పలు ఉత్తమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు భాజపా ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, త్వరలోనే రాష్ట్రంలో కూడా భాజపా అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భాజపా కౌన్సిలర్లు కల్లేడ ధర్మపురి, పుర్రె శ్రీధర్, కునారపు మానస భూమేష్, వేముల మౌనిక రాము, తోపారపు ప్రశాంతి సురేష్, పట్టణ నాయకులు సతీష్ సామల, చంద రమేష్, కైరం సుదర్శన్, ప్రధాన కార్యదర్శి బన్న సంజీవ్, ఉపాధ్యక్షుడు కడార్ల శ్రీనివాస్, ఎళ్ల గౌడ్, అల్లె నర్సయ్య, సింగని సతీష్, భూత్ అధ్యక్షులు మూగల రవితేజ, పల్లికొండ భీమలింగం, దాసరి సంతోష్, అందె శంకర్, ఆడేపు రాజీవ్, రావిన్, బీజేపీ యువ మోర్చా నాయకులు పల్లికొండ నరేష్, మచ్చ గంగరాజం మాధవ్, పల్లికొండ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

**రామాజీపేట గ్రామంలో**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల అధ్యక్షులు ఆకుల మహేష్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ చాలా ఘనంగా జరిగింది. అనంతరం గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు గాగడ్డం మల్లారెడ్డి, బోయిని నరేందర్, పల్లికొండ రవికిరణ్ గార్లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆకుల మహేష్,ఉపాధ్యక్షులు వట్టిమల్ల శ్రీనివాస్ , జిల్లా కిసాన్ మోర్చా నాయకులు కోల శంకర్ , వార్డు సభ్యులు గోనె విష్ణు,నాగరాజు, మండల కార్యవర్గ సభ్యులు కనికరపు రాజేష్, ఆర్మూర్ రాజు, సీనియర్ నాయకులు ఆర్మూర్ నరేందర్, తిరుపతి, గంగారెడ్డి, సత్యం, శ్రీనివాస్, సంజీవ రెడ్డి, భూమ నర్సయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు .



## వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలి...

వార్డుసభ్యుల శిక్షణ కార్యక్రమంలోఎంపీఓ రవిబాబు..

**జగిత్యాల రూరల్, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):**గ్రామ పంచాయతీల బలోపేతం మరియు వార్డు సభ్యుల బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు జగిత్యాల రూరల్ మండలం పొలాస రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఐదు రోజుల శిక్షణ తరగతులు ఈ రోజు ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తాటిపల్లి, మొరపల్లి తో పాటు రూరల్ మండల అన్ని గ్రామ పంచాయతీలకు చెందిన వార్డు సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారి (ఎంపీఓ) రవిబాబు హాజరై వార్డు సభ్యులకు వారి విధులు, బాధ్యతలపై వివరణాత్మక అవగాహన కల్పించారు. వార్డు సభ్యులు తమ పరిధిలోని సమస్యలను గుర్తించి, గ్రామ సభల్లో వాటి పరిష్కారానికి చొరవ చూపాలని,సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడంలో వార్డు సభ్యుల పాత్ర ఉండాలని, పారిశుధ్యం, వీధి దీపాలు, మరియు తాగునీటి సరఫరా వంటి కనీస సౌకర్యాల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు, "వార్డు సభ్యులు కేవలం పేరుకే పరిమితం కాకుండా, గ్రామ పాలనలో చురుగ్గా పాల్గొన్నప్పుడే ఆదర్శ గ్రామాల నిర్మాణం సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు,ఈ ఐదు రోజుల శిక్షణలో నేర్చుకునే అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వార్డు సభ్యులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం,

**బిజెపిలో చేరిన వెల్గటూర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ విజయ ప్రసాద్ ,**

**ఎండపల్లి,ఏప్రిల్ 07, ప్రజా జ్యోతి :** గ్రామాల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం,అని వెల్గటూర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ మామిడిపెల్లి విజయ ప్రసాద్ ,బిజెపి లో చేరిన సందర్భంగా తెలిపారు,జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఉమ్మడి వెల్గటూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ స్థానిక ఎండ పల్లి మండలం అంబారీ పేట కు చెందిన మామిడిపల్లి విజయ ప్రసాద్ సోమవారం కాంగ్రెస్ పార్టీని వీడి, బిజెపి పార్టీలో చేరి కాషాయ కండువా కప్పుకున్నారు. భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంబారిపేటలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మామిడిపల్లి ప్రసాద్ సుమారుగా 100 మంది తన అనుచరులతో కలిసి బిజెపి పార్టీలో చేరారు. భారతీయ జనతా పార్టీ ధర్మపురి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మామిడిపల్లి ప్రసాద్ మాట్లాడుతూ ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూడా అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు లేక పోవడంతో కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు వెల్లడించారు. 46 ఏళ్ల క్రితం కేవలం రెండు పార్లమెంటు సీట్లతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు మూడు దఫాలుగా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారం చేపట్టడం హర్షనీయమని, గ్రామాల అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమని, నరేంద్ర మోడీ పరిపాలనకు ఆకర్షితుడనై బిజెపి పార్టీలో చేరానని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఉమ్మడి వెల్గటూర్ మండలంలో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అధికారం చేపట్టేది బిజెపి పార్టీయేనని మామిడిపల్లి ప్రసాద్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షుడు రావు హన్మంతరావు, నాయకులు తిరుమల ప్రమోద్ గౌడ్, మంచికట్ల రవి, గోపినవేని గంగాచలం యాదవ్, మామిడిపల్లి రమేష్, ముచ్చర్ల రాజు, ఎర్రోజు శ్రీనివాస్, మామిడిపల్లి మధుకర్, మెడపట్ల శిరీష్, మామిడిపల్లి సత్తయ్య, అరెల్లి రాజేందర్ పాల్గొన్నారు.






## చీకోడ్‌లో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం

**ముస్తాబాద్, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి ):** చీకోడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లా బాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఇళ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా విజయ్ రెడ్డి, ఉచిడి బాల్ రెడ్డి, షీలా ప్రశాంత్, హౌసింగ్ ఏ ఈ , గ్రామ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, ఉపసర్పంచ్ రంజిత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరెడ్ల కొండల్ రెడ్డి, చీకోడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పు రమేష్, పిట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## చెట్ల విక్రయం సర్పంచ్‌పై ప్రజావాణిలో ఫిర్యాదు

**కొడిమ్యాల, ఏప్రిల్ 06,(ప్రజాజ్యోతి):** మండలం తిప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ ల్యాగల రాజేశంపై గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అనుమతులు లేకుండా చెట్లను నరికి విక్రయించి వచ్చిన సుమారు రూ.20 వేల రూపాయలను ప్రభుత్వ ఖాతాలో జమ చేయకుండా స్వంత అవసరాలకు వినియోగించుకున్నారని ఆరోపించారు.గ్రామంలోని నల్లగొండ రోడ్డునుంచి గంగిశెట్టి ఆంజనేయులు షెడ్ వరకు ఉన్న చెట్లను నరికి సుమారు ఆరు చెట్లను విక్రయించినట్లు తెలిపారు. ఈ విషయంపై ఏప్రిల్ 2న జరిగిన గ్రామ సభలో సర్పంచ్‌ను నిలదీయగా, చెట్ల విక్రయం జరిగినట్లు ఒప్పుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఫిర్యాదులో మ్యాకల మల్లేశం, ఆకుల వెంకటేశం, బొక్కెన అరుణ్ కుమార్, నరెడ్ల గౌతమ్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భీమారం మండల బీజేపీ కార్యాలయంలో

# 47వ స్థాపన దివస్ వేడుకలు

**భీమారం, ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి ):**భారతీయ జనతా పార్టీ 47వ స్థాపన దివస్ సందర్భంగా భీమారం మండల పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షులు నాగం శివకుమార్ పార్టీ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన పార్టీ స్థాపకులకు, మహానేతలకు ఘన నివాళులు అర్పించారు. పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.దేశ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీజేపీ మరింత బలపడాలని ఆకాంక్షించారు.భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6న స్థాపించబడినప్పటి నుండి సాధారణ కార్యకర్తల శక్తితో ఎదుగుతూ దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించిందని ఆయన పేర్కొన్నారు. ప్రారంభంలో కేవలం 2 ఎంపీ స్థానాలతో ప్రస్థానం మొదలుపెట్టిన పార్టీ, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటూ క్రమంగా తన బలాన్ని పెంచుకుందని తెలిపారు.అటల్ బిహారీ వాజపేయి గారి నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి బీజేపీ తన సత్తాను చాటిందని, అనంతరం నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశవ్యాప్తంగా అఖండ విజయాలను సాధించి పూర్తి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అభివృద్ధికి కొత్త దిశ చూపుతోందని అన్నారు.

“సబ్కా సాథ్ - సబ్కా వికాస్ - సబ్కా విశ్వాస్” అనే సిద్ధాంతంతో అన్ని వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని బీజేపీ ముందుకు సాగుతోందని చెప్పారు. చిన్న స్థాయి నుంచి ప్రారంభమై ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిన బీజేపీ ప్రయాణం ప్రతి కార్యకర్తకు ప్రేరణగా నిలుస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ముంజ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాచకొండ వేణు, బూత్ అధ్యక్షులు బద్దం జలపతి రెడ్డి, పల్లి భీమయ్య, రాజిరెడ్డి, పవన్ రెడ్డి, గంగారం, మల్లేష్, సాగర్, మధు, నాయకులు మహిపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**చొప్పదండి, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి):** చొప్పదండి పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్నిపట్టణ శాఖ అధ్యక్షులు చిల్ల శ్రావన్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద బీజేపీ జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో బీజేపీ పాత్రను వివరించి, పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ, వాటిని ప్రజలకు చేరవేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 13 వ వార్డు కౌన్సిలర్ జిట్టా మంగకుమార్,జిల్ల కార్యదర్శి చేపూరి సత్యం ,జిల్ల కౌన్సిల్ సభ్యులు గుండేటి శివ శంకర్,జిల్లా నాయకులు మంచికట్ల మల్లేష్,గుర్రం సమర సింహా రెడ్డి, సంగ నరేష్ పట్టణ నాయకులు చల్ల అనూష్,అర్థవెల్లి శ్రీను, కోటగిరి ప్రశాంత్, సిరిపురం శ్రీను,వడ్లూరి సుధాకర్,బొడిగె ఆదిత్య,పెంచికల రమాదేవి ,తాటిపెల్లి,సంతోష్,అమరగొండ తిరుపతి,ఎగుర్ల అంజయ్య,కల్లెం మనీష్,జాగీరి రాజేందర్,చెట్ల రామ కిషన్,పెంచికల అజేయ్ స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొని పార్టీకి తమ మద్దతు తెలిపారు. కార్యక్రమం దేశభక్తి నినాదాలతో ఉత్సాహభరితంగా కొనసాగింది.





## ఇప్పపెల్లి భూములను రక్షించాలని

# ప్రజావాణిలో ఫిర్యాదు

**కథలాపూర్, ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):** మండలంలోని ఇప్పపెల్లి గ్రామానికి చెందిన రెవెన్యూ, అటవీ భూములను రక్షించాలని కోరుతూ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆర్డీఓ జీవాకర్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రామ భూముల రక్షణ కోసం రెవెన్యూ, ఫారెస్ట్ సరిహద్దులను స్పష్టంగా ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. అలాగే ప్రక్క గ్రామాల వారు ఆక్రమించుకున్న రెవెన్యూ, అటవీ భూములను తిరిగి ఇప్పపెల్లి గ్రామానికి అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ స్పందించి సమస్యను పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు. ఇక్కడ సర్పంచ్ నవీన్, ఉప సర్పంచ్ సుజాత రంజిత్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## మురికి కాలువ నిర్మాణం పనులు ఆపాలి

**చొప్పదండి, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి):** తమ వ్యవసాయ భూముల నుండి వెళ్లే మురికి కాలువ నిర్మాణం నిలుపుదల చేసి తమకు పంట నష్టం పరిహారం ఇప్పించాలని చొప్పదండి మండలం కోనేరుపల్లి అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు గజ్జల లక్ష్మీనారాయణ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. గత 23 సంవత్సరాలుగా తమ దళితుల పట్టా భూములకి జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లిస్తానని చెప్పి దాటవేస్తున్నారని పేర్కొన్నారు. సర్పంచ్, కార్యదర్శులను మురికి కాలువ నిర్మాణం పనులు ఆపాలని కోరితే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పది సంవత్సరాలు పాటు మురికి కాలువకు పగుళ్లు ఏర్పడి పంట పొలాలకు నష్టం జరిగిందన్నారు. ఈ విషయమై అప్పటి ప్రత్యేక అధికారికి తెలుపగా నామమాత్రంగా మరమ్మతులు చేశారని అన్నారు. తమకు పంట నష్టానికి నష్టపరిహారం చెల్లించాలని, మురికి కాలువ నిర్మాణం నిలుపుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.



### ఆలిండియా సైనిక్ స్కూల్ లో సీటు సాధించిన

## విజ్ డమ్ స్కూల్ విద్యార్థి

**రాయికల్ , మార్చి 06**పట్టణంలోని విజ్ డమ్ హై స్కూల్ కి చెందిన పడకంటి ఓంకార్ ( తండ్రి పేరు గోవర్ధన్ ) అనే విద్యార్థి జనవరి 18 తేదీన జరిగిన ప్రవేశ పరీక్ష లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మార్చి 5 న వెలువడిన మొదటి రౌండు ఫలితాలలోనే ఆలిండియా సైనిక్ ప్రవేశ పరీక్ష లో ఉత్తమ ర్యాంక్ సాధించి సైనా ఇంటర్నేషనల్ సైనిక్ స్కూల్ మధ్య ప్రదేశ్ లో సీటు సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మొదటి రౌండ్ లోనే సీటు సాధించిన ఓంకార్ ను సన్మానించి మాట్లాడారు. నర్సరీ నుండి నేటి వరకు మా పాఠశాలలోనే విద్యనభ్యసించిన విద్యార్థి సైనిక్ స్కూల్ సీట్ సాధించడం గర్వకారణం అని, సైనిక్ స్కూల్స్ అంటే భారతదేశంలో రక్షణ దళాలలో చేరాలని ఆశించే విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక విద్యాసంస్థలు, ఈ పాఠశాలల్లో విద్యార్థులకు మంచి విద్యతో పాటు క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసే విధంగా శిక్షణ ఇస్తారు. ఇక్కడ చదివిన విద్యార్థులు భవిష్యత్తులో ఎన్ డి ఏ ద్వారా ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌లో చేరేందుకు మంచి అవకాశాలను పొందుతారు, అందువల్ల ఈ పాఠశాలలు దేశ సేవకు విద్యార్థి దశ నుంచి సిద్ధం చేసే ముఖ్యమైన సంస్థలుగా గుర్తింపు పొందాయని, వాటిలో మా పాఠశాలకు చెందిన విద్యార్థి చేరడం అభినందనీయం అని అన్నారు. ఓంకార్ ను డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



### చీకోడ్ గ్రామంలో మానవత్వానికి నిదర్శనం – పులి విట్టల్ కుటుంబానికి

## కాంగ్రెస్ పార్టీ సహాయం

**ముస్తాబాద్, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి ):**

చీకోడ్ గ్రామంలో అనారోగ్యంతో మరణించిన పులి విట్టల్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు మానవత్వాన్ని చాటుతూ 25 కిలోల బియ్యం సంచిని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి, తమ వంతు సహాయాన్ని అందించారు.గ్రామస్థులు ఈ చర్యను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో ఫుడ్ సేఫ్టీ డే సందర్భంగా అవగాహన వాక్ థాన్

## ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్




**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి;** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం ఫుడ్ సేఫ్టీ డే సందర్భంగా "ఈట్ రైట్" (సరైన ఆహారం)పై అవగాహన కల్పించేందుకు పెద్దపల్లి పట్టణంలో వాక్ థాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐటీఐ మైదానం నుండి జిల్లా ఆసుపత్రి వరకు ఈ అవగాహన ర్యాలీ కొనసాగింది. కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 6 నుండి 11 వరకు ఆరోగ్య వారోత్సవాలను వివిధ కార్యక్రమాల ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా సోమవారం ఫుడ్ సేఫ్టీ డే నిర్వహించినట్లు చెప్పారు. అలాగే ఫుడ్ రిజిస్ట్రేషన్ మేళా, హాస్టళ్ల లో పనిచేసే ఫుడ్ హ్యాండ్లర్లకు శిక్షణ కార్యక్రమాలు, సంబంధిత శాఖల ద్వారా హోటళ్ల తనిఖీలు నిర్వహిస్తామని వెల్లడించారు.

ప్రజలు సరైన ఆహారాన్ని సరైన సమయంలో, సరైన మోతాదులో తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, ఆహారంలో ఉప్పు, చక్కెర తక్కువగా వాడాలని సూచించారు. రోజువారీ ఆహారంలో పండ్లు, కూరగాయలు ఉండేలా చూసుకోవాలని, వంటల్లో అధికంగా నూనె వాడకాన్ని తగ్గించాలని అన్నారు. బయట ఆహారం కంటే ఇంటి ఆహారం ఆరోగ్యానికి మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఖరీదైన పండ్లు మాత్రమే తినాల్సిన అవసరం లేదని, సీజన్‌కు అనుగుణంగా లభించే పండ్లు తిన్నా మంచి పోషక విలువలు లభిస్తాయని తెలిపారు.అలాగే రోజుకు కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయడం లేదా నడవడం ఆరోగ్యానికి చాలా మంచిదని చెప్పారు. దీని వల్ల మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్, ఊబకాయం, పోషకాహార లోపం, రక్త హీనత వంటి అసంక్రమిత వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్. రాజమౌళి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కావేటి రాజగోపాల్, లయన్స్ క్లబ్ సభ్యులు బోడకుంట రామకృష్ణ, మీచాల సత్యనారాయణ, రేకులపల్లి శశాంక్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టె లక్ష్మయ్య, వైద్య అధికారులు డాక్టర్ శ్రవణ్, డాక్టర్ మమత, డాక్టర్ సంయుక్త, రాఘవపూర్ పీహెచ్‌సీ, రాగినేడు పీహెచ్‌సీ, పెద్దపల్లి యూపీహెచ్‌సీకి చెందిన ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కస్తూర్బా, మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలల విద్యార్థులు కూడా ఈ వాక్ థాన్‌లో పాల్గొన్నారు.



బీజేపీ పార్టీ ఆవిర్భావ వేడుకల్లో

## పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్

**వేములవాడ,ఏప్రిల్,6:ప్రజాజ్యోతి** వేములవాడ పట్టణం లో సోమ వారం రోజున భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా 46 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగినాయి ఈ సందర్భంగా పార్టీ కార్యాల యంలో అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ పార్టీ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేసి ఆవిర్భావ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు వారు మాట్లాడుతూ 1980లో భారతీయ జన సంగ్ గా స్థాపించ బడ్డ పార్టీ కేవలం రెండు ఎంపీ సీట్లలో ప్రారంభించి భారత దేశం లో నరేంద్ర మోడీ నాయకత్వం లో వరుసగా మూడోసారి ప్రధాని నాయకత్వం లో కొనసాగుతుంద ని అన్నారు రాజకీయ పార్టీ అయి నప్పటికీ కేవలం దేశం కోసం ధర్మం కోసం మాత్రమే పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు పిన్నింటి హనుమాన్లు బోనాల శివ వివేక్ రెడ్డి అన్నం నరసయ్య నామాల శేఖర్ నేరేళ్ల సాయి బిల్ల కృష్ణ గుడిసె మనోజ్ కేసరి య శ్వంత్ తదితరులు పాల్గొన్నారు

భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ – సౌకర్యాలపై

# ఇన్చార్జ్ ఈవో పర్యవేక్షణ

**వేములవాడ,ఏప్రిల్,6:ప్రజాజ్యోతి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను ఆలయ ఇన్చార్జ్ ఈవో శ్రీ అంజనా రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న లడ్డు తయారీ విభాగం, లడ్డు కౌంటర్, పులిహోర ప్రసాదం నాణ్యత, అలాగే అన్నదాన సత్రంలో భక్తులకు అందిస్తున్న వన్‌డే భోజన సదుపాయంను పరిశీలించారు. అంతేకాకుండా నిత్య కళ్యాణం నిర్వహణ, సంబంధిత రికార్డులు, భక్తులకు తాగునీరు అందించే చలివేంద్ర కేంద్రం వంటి సౌకర్యాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ పర్యవేక్షణలో ఆలయ ఉద్యోగులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.






మహిళ భద్రతపై విద్యా సంస్థలు, పని ప్రదేశాల్లో ప్రత్యేక

## అవగాహన కార్యక్ర మాలు: జిల్లా షీ టీమ్.

**వే ము ల వా డ , ఏ ప్రి ల్ , 6 : ప్ర జా జ్యో తి** :సోషల్ మీడియాలో అపరి చితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సూ చనల మేరకు జిల్లా షీ టీమ్ ప్రతి రోజూ విద్యాసంస్థలు, మహిళలు పని చేసే ప్రదేశాలను సందర్శిస్తూ గుడ్ టచ్ / బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో చట్టం, Cyber crime ,(1930 ), Eme rgency Response Support System (ERSS) 112 , మరి యు T SAFE, షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈకార్యక్రమంలో భాగంగా షీ టీమ్ బృందం ఈరోజు వేములవాడ ZPHS బాలికల పాఠశాల సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించి, వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 8712656425 కు ఫిర్యాదు చేయాలని నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని , ఫిర్యాదుదారుల వివరాలు పూర్తి గా గోప్యంగా ఉంచబడ తాయని సూచించారు. సోషల్ మీడియా లో అపరిచిత వ్యక్తులకు స్పందిం చకూడదని,గుర్తు తెలియని వ్య క్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏ ఎస్ఐ ప్రమీల, రవి. సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్‌తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. బన్నాజి ఉపాధ్యాయులు B.V కృష్ణ బాలరాజు p.సత్యనారాయణ ,p.రవీందర్ రావు, పాల్గొన్నారు.





పుట్టిన నేల కోసం సేవా యజ్ఞం...

# ఆలయ ఫౌండేషన్

**తహసీల్దార్ కార్యాలయంలో బెంచీలు ఏర్పాటు – అభినందనలు వెల్లువ**

**వీణవంక, ఏప్రిల్ 7 ( ప్రజాజ్యోతి )**వీణవంక మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రెండు బెంచీలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఒక బెంచీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి, ఐఏఎస్ ఆదేశాల మేరకు, కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేతృత్వంలో జరిగింది.ఈ సందర్భంగా గుణసాగర్ మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆలయ ఫౌండేషన్ ద్వారా పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు, వైద్య శిబిరాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. గతంలో ఘన్ముక్ల మోడల్ స్కూల్ మరియు ఘన్ముక్కుల గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరాలకు మంచి స్పందన లభించిందన్నారు."విద్య, వైద్యం, ఉపాధి" లక్ష్యాలతో ఆలయ ఫౌండేషన్ గత పది సంవత్సరాలుగా నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తోందని చెప్పారు. మధ్య ప్రదేశ్‌లో పనిచేస్తూ కూడా పుట్టిన గడ్డపై సేవ చేయడం నరహరిగారి గొప్పతనమని ప్రజాప్రతినిధులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వీణవంక తహసీల్దార్ దాసరి రాజమౌళి, వల్బాపూర్ గ్రామ సర్పంచ్ అందె శ్రీమతి కుమార్, పల్లె బోయిన రాజ్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు





# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి సీడ్ వర్క్స్ భారీ విరాళం

- **కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గుల్లకోట ప్రాథమిక పాఠశాల: సంస్థ మేనేజర్ సునీల్,**
- **ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు,**

**ఎండపల్లి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి):** సామాజిక బాధ్యతలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని సీడ్ వర్క్స్ ఇంటర్నేషనల్ ఆగ్రో సీడ్స్ లిమిటెడ్ మేనేజర్ సునీల్ అన్నారు. మంగళవారం మండలంలోని గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వారు,పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేనేజర్ సునీల్ మాట్లాడుతూ,తమ సంస్థ లాభాల నుండి సామాజిక సేవా కార్యక్రమాల (సి ఎస్ ఆర్) కింద ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే ఆదర్శ పాఠశాలగా నిలిచిన గుల్లకోట పాఠశాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి అభ్యర్థన మేరకు రూ. 1.80 లక్షల నిధులతో పాఠశాల భవనాలకు రంగులు వేయించడం, గొట్టపు బావికి మోటార్ బిగింపు, విద్యార్థుల కోసం వాటర్ డిస్పెన్సర్ వంటి వసతులను కల్పించినట్లు వివరించారు.పాఠశాల విద్యార్థుల క్రమశిక్షణ, యూనిఫామ్, పరిసరాల పరిశుభ్రత చూస్తుంటే కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ఉందని ఆయన ప్రశంసించారు. ప్రభుత్వ రంగంలో ఇలాంటి పాఠశాలను చూడటం సంతోషంగా ఉందన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అంకితభావంతో పనిచేయడం వల్లే విద్యార్థులు ఇంతటి సృజనాత్మకతను కనబరుస్తున్నారని కొనియాడారు. అనంతరం పాఠశాల తరపున సంస్థ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ, గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్‌గౌడ్, సీడ్ వర్క్స్ ప్రతినిధులు హరినాథ్, సవిత, సదానందం, ఆనంద్ రెడ్డి, దిల్లేశ్వర్ రెడ్డి , అలాగే ఉపాధ్యాయులు రమాదేవి, మాలతి, నరేష్ కుమార్, కృష్ణారెడ్డి, శ్రీలత, ప్రశాంత్, శిరీష,అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా శ్రీ రామలింగేశ్వర

## స్వామి ప్రతిష్ట మహోత్సవంల

- **ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్**

**గంభీరావుపేట ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):**
గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామం లో నాఫ్స్కాబ్ చైర్మన్ శ్రీ కొండూరు రవీందర్ రావు గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రామలింగేశ్వర స్వామి పునర్ ప్రతిష్ట,మరియు శ్రీ సీతారాములు,వెంకటేశ్వర, ఆంజనేయ,నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం లొ సోమవారం రోజున పాల్గొని తీర్థప్రసాద్ స్వీకరించిన మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ బోయిన్పల్లి వినోద్ కుమార్ ,మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య ,బిఆర్ఎస్నాయకులు తో పాటు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కోరుట్ల, ఏప్రిల్ 6 ప్రజాజ్యోతి**:భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి 46 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కోరుట్ల పట్టణంలో పార్టీ శ్రేణులు ఘనంగా ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనుప్ రావు, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, అల్లాడి ప్రవీణ్, పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీ నారాయణ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్యామ ప్రసాద్ ముఖర్జీ మరియు దీన్ దయాళ్ ఉపాధ్యాయ సిద్ధాంతాల స్ఫూర్తితో బీజేపీ ముందుకు సాగుతోందన్నారు. ఏకాత్మ మానవతావాదం, అత్యోదయ సిద్ధాంతాలను అవలంబిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. 1980లో కేవలం రెండు సీట్లతో ప్రారంభమైన పార్టీ, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందని తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి 14 కోట్లకు పైగా కార్యకర్తలు ఉన్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, కౌన్సిలర్ తిరుమల వాసు, గుగులోతు శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ మరియు బీజేపీ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్, సీనియర్ నాయకులు సుదవెని మహేష్, ఎంబెరి నాగభూషణం, గిన్నెల శ్రీకాంత్, పోతుగంటి శ్రీనివాస్, చిరుమల్ల ధనుంజయ్, మ్యాకాల గణేష్, చెట్లపెల్లి ఓం ప్రకాష్, తులసి కృష్ణ, మచ్చ శేఖర్, బెక్కం అశోక్, బాలాజీ రావు, రచమడుగు శ్రీనివాస్ రావు, గిన్నెల అశోక్, తల్లపెల్లి శ్రీనివాస్, చిట్యాల రాజేందర్, ఒల్లజి నగేష్, రాదరపు సత్యనారాయణ, మైధం సత్యనారాయణ ,రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు సొరుపక రమేష్, యువమోర్చా అధ్యక్షులు కళాల సాయిచంద్, ధమ్మా సంతోష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎల్లల నారాయణ రెడ్డి, మామిడి మల్లేష్ రెడ్డి, మల్లేశం, అక్మల్, జక్కుల ప్రవీణ్, నరవేని అశోక్, ప్రవీణ్, తైదల ప్రశాంత్, బాల్క ప్రేమ్ సాగర్, కైరంకొండ రాజా, గంగారాం, నల్ల రాజుకుమార్, గోదా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





## కోరుట్ల గడి బురుజుల భూముల కబ్జాలపై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు

- **ప్రజావాణిలో విఎల్టిలను రద్దు చేయాలని కోరిన అఖిలపక్ష, ప్రజాసంఘాల నాయకులు**

**కోరుట్ల,ఏప్రిల్ 6 ప్రజాజ్యోతి**కోరుట్ల పట్టణంలోని చారిత్రక గడి బురుజులు మరియు వాటి పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామ కంఠం, ఆబాదీ భూములపై అక్రమ కబ్జా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ గడి బురుజుల పరిరక్షణ సమితి మరియు అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, గడి బురుజుల చుట్టుపక్కల ఉన్న ఖాళీ భూములను లక్ష్యంగా చేసుకుని కొందరు భూమాఫియా వ్యక్తులు నకిలీ దస్తావేజులు సృష్టించి, అనుమానాస్పద వీఎల్టీల ఆధారంగా ఆ భూములను వ్యక్తిగత ఆస్తులుగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఇకనైనా తమరు వాటిని రద్దు చేయాలని కోరగా జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ కోరుట్ల కమీషనర్ ను పిలిచి ఏమైనా ఆనాలోచనలు జరిగినట్లయితే వేంటనే రద్దు చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు డాక్టర్ పేట భాస్కర్, ఎండి ముజాహిద్, చింత భూమేశ్వర్, ఎండి ముజీబుర్ రెహమాన్లు మాట్లాడుతూ ఇంకా ఈ భూములను ప్లాట్లుగా మార్చి రిజిస్ట్రేషన్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులు, వివిధ పార్టీల నాయకులు కోరుట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.గడి బురుజులు పట్టణ చరిత్రకు ప్రతీకలని, అవి కబ్జాకు గురైతే భవిష్యత్ తరాలకు అమూల్యమైన వారసత్వం కోల్పోయే ప్రమాదం ఉందని ఇది ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో గడి బురుజుల ప్రాంతాన్ని ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించేలా కూరగాయల మార్కెట్, పార్కు ఏర్పాటు, గడి బురుజులలో ఉన్న మైసమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని మరియు కోనేరును పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .అలా కానీ పక్షంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని నాయకులు స్పష్టం చేశారు.

## పత్తిపాకలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ధర్మారం,ఏప్రిల్06(ప్రజా జ్యోతి న్యూస్):**మండలంలోని పత్తిపాక గ్రామంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి,కార్యకర్తలకు మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ ధర్మారం మండల ఉపాధ్యక్షుడు బైరి చంద్రశేఖర్ జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు.దేశవ్యాప్తంగా బీజేపీ వేగంగా విస్తరిస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు ఆకుల లచ్చయ్య,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సూత్రపు మహేష్,శేఖర్,గంగరాజు, అజయ్,మహేందర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో కవల చిన్నారుల హత్య కేసు ఛేదన

- కన్నతండ్రితో పాటు కుటుంబ సభ్యులు అరెస్ట్
- తండ్రి, తాత, నానమ్మ, బాబాయ్ కలిసి దారుణం
- ఆస్తి ఆశే కారణం... పాశవిక కుట్ర బహిర్గతం
- బావిలోకి నెట్టేసి కవలల ప్రాణాలు తీసిన ఘటన
- చాకచక్యంగా కేసు ఛేదించిన కరీంనగర్ పోలీసులు





**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 06,ప్రజా-జ్యోతి:**
కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్‌లో జరిగిన కవల ఆడపిల్లల హత్య కేసును కరీంనగర్ రూరల్ పోలీసులు వేగంగా ఛేదించారు. సొంత బిడ్డలనే కడతేర్చిన ఈ దారుణ ఘటనలో కన్నతండ్రితో పాటు అతనికి సహకరించిన కుటుంబ సభ్యులు కలిపి నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు,సోమవారం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వివరాలు వెల్లడించారు ,ఆస్తిపై మక్కువ,మగబిడ్డపై మోజు ఈ అమానుష ఘటనకు కారణమని విచారణలో వెల్లడైందన్నారు,జూబ్లీనగర్‌కు చెందిన కచ్చు శ్రీశైలం (28) ప్రతిమ మెడికల్ కాలేజీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. 2020లో మౌనికతో వివాహం కాగా 2022లో వీరికి కవల ఆడపిల్లలు గీతంశి,గీతన్విక జన్మించారు. అయితే మొదటి నుంచే మగబిడ్డ కావాలనే ఆశతో ఉన్న శ్రీశైలం,ఆడపిల్లలు పుట్టడం పట్ల అసంతృప్తిగా ఉండేవాడు.కుటుంబానికి చెందిన సుమారు రూ.2 కోట్ల ఆస్తి భవిష్యత్తులో ఆడపిల్లల పెళ్లిళ్లకే ఖర్చవుతుందని భావించి, వారిని అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్నాడు.ఈ క్రమంలో తన తల్లిదండ్రులు కచ్చు అశోక్,లావణ్య,తమ్ముడు రాకేష్‌తో కలిసి హత్యకు పథకం రచించాడు.ఏప్రిల్ 3న పథకం ప్రకారం శ్రీశైలం తన భార్యను ఇంట్లోనే ఉండమని చెప్పి ఇద్దరు చిన్నారులను బలవంతంగా మోటార్ సైకిల్‌పై పొలం వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ ముందుగానే సిద్ధంగా ఉన్న కుటుంబ సభ్యులతో కలిసి చుట్టుపక్కల ఎవరూ లేని సమయం చూసి ఇద్దరు చిన్నారులను వ్యవసాయ బావిలోకి తోసివేశాడు.
నీటిలో మునిగిపోతున్న గీతంశి ప్రాణాల కోసం పోరాడుతుండగా శ్రీశైలం బావిలోకి దిగి ఆమెను నీటిలో ముంచి ఊపిరాడకుండా చేసి హతమార్చి అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు పిల్లలను కాపాడేందుకు ప్రయత్నించినట్లు నటిస్తూ కేకలు వేశాడు. ఘటనపై అనుమానం వచ్చిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో రూరల్ సి.ఐ. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది.విచారణలో నిందితుల ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండడంతో గోపాల్‌పూర్‌లో తలదాచుకున్న వారిని గుర్తించారు. ఆదివారం మధ్యాహ్నం నలుగురు నిందితులను తండ్రి కచ్చు శ్రీశైలం ,తాత కచ్చు అశోక్ ,నానమ్మ కచ్చు లావణ్య,బాబాయ్ కచ్చు రాకేష్‌లను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు తమ నేరాన్ని అంగీకరించారు. హత్యకు ఉపయోగించిన గ్లామర్ మోటార్ సైకిల్ ఒక వివో మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన రూరల్ ఏసీపీ విజయ కుమార్,సి.ఐ. నిరంజన్ రెడ్డి,సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అభినందించారు.గ్రామంలో ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీపీ వెల్లడించారు.

ప్రజాపాలన ప్రగతిప్రణాళిక లో భాగంగా

## టీబి ముక్త్ భారత్

**గంభీరావుపేట ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి);**
గంభీరావుపేట మండలంమల్లారెడ్డిపేట గ్రామంలో టీబి ముక్త భారత్ అభియాన్ 100 రోజుల ప్రోగ్రాం హైరిస్క్ గ్రామాలలో జిల్లా వైద్యాధికారిని డాక్టర్. రజిత గారి ఆదేశానుసారం ఎక్స్రే క్యాంపు నిర్వహించడం జరిగింది. సోమవారం రోజున 79 మంది సింటోమెటిక్ మరియు హైరిస్క్ వాళ్లకి ఎక్స్రే తీయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మల్లారెడ్డిపేట్ సర్పంచ్ చేకూటి మహేష్ మరియు వార్డ్ సభ్యులు మరియు సిహెచ్ఓ రమేష్, టీబి సూపర్వైసర్స్ మహిపాల్, జేత్య, గంగాధర్, ఎక్స్రే టెక్నీషియన్ బాలు, ఎమ్మెల్ హెచ్ పి ఎస్ అరుంజ్యోతి, అనూష, ఏఎన్ఎం లు వినోద, ఇందిర, ఆశా వర్కర్స్ పాల్గొనడం జరిగింది.



పేదవారికి ఒకపూటైనా

## కడుపునిండా భోజనం అందిద్దాం

- అన్నార్తులకు అన్నదానంతో పాటు వాటర్ బాటిల్స్ పంపిణీ*
- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్*



**వేములవాడ ,ఏప్రిల్,6:ప్రజాజ్యోతి**
అన్నపూర్ణే! సదాపూర్ణే! శంకర ప్రాణ వల్లభే! జ్ఞానవైరాగ్య సిద్ధ్యర్థం భిక్షాం దేహీ చ పార్వతి* ట్రస్టు ఆధ్వర్యంలో దాతలు అందిస్తున్న సహకారంతో 1812 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున లక్ష్మీగణపతి, రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్న దాతలుగా* పుట్టిన రోజు సందర్భంగా ముచ్చర్ల హనుమకొండ జిల్లా వాస్తవ్యులు చిర్ర మానస రాజేందర్ గౌడ్ దంపతులు పెళ్లిరోజు సందర్భంగా వస్తాది రాజేష్ సాహిత్య దంపతులు శివుడికి ప్రీతికరమైన సోమవారం సందర్భంగా అన్నదానం చేయాలన్న సంకల్పంతో జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ దంపతులు పుట్టినరోజు సందర్భంగా ఎంఏ నసీర్ జుబైర్ గార్లు యెడెల్లి శ్రీనివాస్ గారి పుట్టినరోజు సందర్భంగా వీరి శిష్యులు లైశెట్టి సంతోష్ *శాశ్వత దాతలుగా* డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వర రావు స్నేహాలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు శిరీష సాయిచంద్ర దంపతులు శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని మీయొక్క పుట్టిన రోజు పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్య క్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్ర దించాలని, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ గొంగళ్ల రవికుమార్ సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు

సెస్ సంస్థను తమ ఏటీఎం కార్డుల వాడుకున్న సెస్ పాలకవర్గం

## బిఆర్ఎస్ నాయకులు దయ్యాలు వేదాలు వల్లించినట్లు మాట్లాడుతున్నారు

- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్



**గంభీరావుపేట ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి);**
గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో సోమవారం రోజున పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతు, గత పక్షం రోజులుగా బిఆర్ఎస్ సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థను నాడు టిఆర్ఎస్ లో ఉన్నటువంటి పాలకులు ఏ విధంగా వినియోగదారులను రైతులను నట్టేట ముంచి వేల వందల కోట్ల రూపాయల అవినీతి చేసి ఒక సెస్ సంస్థను తమ ఏటీఎం కార్డు లాగ వాడుకున్నటువంటి విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు, ఆనాటి మంత్రి ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి స్థానిక శాసనసభ్యుడు కేటీఆర్ నిజంగా దీనిలో అవినీతి ఉందని 2016వ సంవత్సరంలో రంగారావు కమిటీని వేసింది వాస్తవం కాదా అందులో అవినీతి బట్టబయలైంది వాస్తవం కాదా అని ఘాటుగా అన్నారు, అనాడు స్వయంగా కేటీఆర్ గారె ఈ సహకార విద్యుత్ సంస్థలు రద్దుచేసి కచ్చితంగా దీన్ని ఎంపీడీసీఎల్ కలపాల్సిన అవసరం ఉందని చెప్పింది వాస్తవం, ఆనాడు మీరే ఇసంస్థ అవినీతి జరిగాయని తెలుసుకొని ప్రభుత్వం లో విద్యుత్ సంస్థను కలపాలని అన్నారు.ఈరోజు ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత సెస్ ను కాపాడుకోవాలని ఒక సిరిసిల్లలో ఉన్నటువంటి అందరిని రెచ్చగొట్టే విధంగా మాటలు మాట్లాడడం నిజంగా సిగ్గుచేటని ధ్వజమెత్తారు. గతంలో ఐదు సంవత్సరాలలో ఉన్నటువంటి చైర్మన్ చిక్కాల రామారావు ఏ విధంగా ఈ సంస్థను అధోగతి పాలు చేస్తే ఇవాళ సంస్థ నష్టాల్లో ఉన్నటువంటి మాట వాస్తవం కాదా అని అన్నారు.
ఇప్పుడు బిఆర్ యస్ పార్టీ దయ్యాలు వేదాలు పలికినట్లుందని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇప్పుడు మీరు ఎంత విమర్శన చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఉన్నటువంటి విద్యుత్ వినియేగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తామని మీరు విమర్శలు చేస్తే కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తిరగబడతాం మిమ్మల్ని ఎక్కడ కూడా తిరుగనియమని హమీద్ హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ సోషల్ మీడియా శనిగరపు శంకర్, ఎయంసి డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు లక్కం నాంపెల్లి,బిసి సెల్ మండల నాయకులు గుర్రం రాజు గౌడ్, దేశెట్టి రాజశేఖర్, యస్సి సెల్ మండల నాయకులు పంతం సురేష్, పార్టీ సీనియర్ నాయకులు పెద్ద వేని మల్లయ్య ,ఆశయగారి చందూ గౌడ్,నల్ల రాజ్ కుమార్, పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడు రమేష్ యాదవ్ ని

## సన్మానించినా మాజీ జడ్పి చైర్ పర్సన్

**జమ్మికుంట, ఏప్రిల్06 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మండల బీజేపీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన దొంతరవేన రమేష్ యాదవ్‌ను కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయగణపతి శాలువా కప్పి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీజేపీ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి తగిన హోదాలు, పదవులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జమ్మికుంట మండలంలో బీజేపీ బలోపేతానికి రమేష్ యాదవ్ అహర్నిశలు కృషి చేస్తూ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. వారి వెంట బిజెపి నాయకులు ఆవుల తిరుపతి ఉన్నారు..

